# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్

చిక్కడపల్లి, జూలై 30 : గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళ వారం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ లబ్ధిదా రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ రావడంతో సీఎం ఆర్ఎఫ్‌కు ఆలస్యం జరిగిందని అన్నా రు. గత ప్రభుత్వం దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ అందించడం జరి గిందని తెలిపారు. ఈ ప్రభుత్వం కూడా దర ఖాస్తు చేసుకున్న వారందరికీ సీఎంఆర్ఎఫ్‌ను ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్‌కు చెందిన 8 మంది లబ్ధిదారులకు రూ. 2,40,500, గాంధీనగర్ డివిజన్‌కు చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ. 3,50,000 అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, రాంనగర్ డివిజన్ల అధ్యక్షుడు రాకేశ్ కుమార్, శ్రీధర్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, నాయ కులు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, పాశం రవి, శ్రీని వాస్, ఎస్సీ ప్రేమ్, బల్లుల కిరణ్, రాజ్‌కుమార్, చందు, సరస్వతి పాల్గొన్నారు.

గోల్నాక : గోల్నాక డివిజన్‌కు చెందిన రాజమ్మ అనారోగ్యం కారణంగా ఐబీవీల ఓ ప్రైవేటు దవాఖానలో శస్త్ర చికిత్స చేయించు కుంది. ఈమెకు మాజీ మంత్రి హరీశ్‌రావు సిఫారసుతో సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు కాగా అట్టి రూ.18వేల విలువగల చెక్కును మంగళవారం గోల్నాక క్యాంపు కార్యాల యంలో బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీని వాస్‌గౌడ్ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు

## బీఆర్ఎస్‌లోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ



కార్యాలయంలో మాట్లాడుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జూలై 30 : బీఆర్ఎస్‌లోకి గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి రావడం అభినందనీయం అని ము షీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నా రు. నెల రోజుల క్రితమే బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి కాంగ్రెస్ లో చేరిన విషయం తెలిసిందే.. మంగళవారం గాంధీ నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడారు. గత సీఎం కేసీఆర్ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మరికొంత మంది ఎమ్మె ల్యేలు తిరిగి బీఆర్ఎస్ పార్టీ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## నర్సింగ్ కౌన్సిల్‌ను ప్రక్షాళన చేయాలి



అవినీతి నిలయంగా మారిన తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్‌ను తక్షణమే ప్రక్షాళన చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని నిరుద్యోగ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, బీసీ యువ జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. కేవలం పేపర్లకే పరిమితమైన నర్సింగ్ కళాశా లలను ఒక్కో వ్యక్తి 5 నుంచి 20 కాలేజీలను నడుపుతూ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ, కళాశాలల కరస్పాండెట్లతో కుమ్మక్కై కోట్లాది రూపాయాలను అక్రమంగా సంపాదిస్తున్నా రని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పం దించి నర్సింగ్ కౌన్సిల్‌లో జరుగుతున్న అవ కతవకలు, అక్రమాలపై విచారణ జరిపి, ప్ర క్షాళన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో శివకృష్ణ, వంశి, మధు పాల్గొన్నారు.

- కాచిగూడ



## సినారెకు ఘన నివాళి

ముషీరాబాద్, జూలై 30: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం కవి, సాహితీ వేత్త డాక్టర్ సి. నారాయణ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త రమణ వెల మకన్ని ముఖ్య అతిథిగా పాల్గొని సినారె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీమణి, సత్యనారాయణ మూర్తి, గరిమెల్ల సీత, బి.కె. అపర్ణ పాల్గొన్నారు.

## సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కుందాల గణేశ్‌చారి, బాల్‌రాజ్‌గౌడ్

రవీంద్రభారతి, జూలై 30 : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50 శాతం రిజ ర్వేషన్లు కల్పించాలని, రాజకీయ రిజర్వేషన్లు కల్పించే వరకు దేశవ్యాప్తంగా బీసీలందరినీ ఏకతాటిపైకి తెచ్చి పెద్ద ఎత్తుతన ఉద్యమిస్తా మని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందాల గణేశ్‌చారి, కన్వీనర్ బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు.

మంగళవారం రవీంద్రభారతిలో ఆగస్టు 7న జరిగే జాతీయ ఓబీసీ మహాసభ వాల్‌పో స్టర్‌ను ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి ఆవిష్కరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీన పంజాబ్‌లోని అమృతసర్‌లో 9వ జాతీయ ఓబీసీ మహాస భను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వా హక అధ్యక్షుడు కులచర్ల శ్రీనివాస్‌ముది రాజ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్‌గౌడ్, ఎలికట్టే విజయ్‌కు మార్‌గౌడ్, సమతాయాదవ్, సుజాత, దేవిక, గూడూరు భాస్కర్, ఇంద్రం రజక, మహేశ్, పాలకూరి కిరణ్, మహేశ్‌యాదవ్ లక్ష్మణ్, మీసాలగణేశ్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

చిక్కడపల్లి, జూలై 30: కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర గ్రామపం చాయతి ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూని యన్ గౌరవ అధ్యక్షుడు పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన యూనియన్ ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. భాస్కర్, అధ్యక్షుడు పాండు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. వెంట కయ్య మాట్లాడుతూ.. కారోబార్, బిల్ కలెక్ట ర్లను గ్రామపంచాయతి సహాయ కార్యదర్శు లుగా నియమించాలని అన్నారు. పీఆర్సీలో గ్రామపంచాయతి సిబ్బందని అర్హులుగా గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పంచాయతి కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర వధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఉపాధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.

## 4 నుంచి షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలు



తెలంగాణ సత్తా చాటాలని సెంట్రల్ జోన్ అడిషనల్ డీసీపీ బి. ఆనంద్ అన్నారు. ఆగస్టు 4న బెంగళూర్‌లో నిర్వహించే 10వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలకు బర్క త్‌పురలోని జీవీఆర్ కరాటే అకాడమీ నుంచి 19 మంది ఎంపికైనట్లు నిర్వాహకుడు తెలి పారు. ఎంపికైన 12 మంది బాలికలు, 7 గురు బాలురును అడిషనల్ డీసీపీ అభినం దించారు. సెంట్రల్ జోన్ ఇన్‌స్పెక్టర్ జి.కిషన్, కరాటే మాస్టర్ డాక్టర్ జీఎస్. గోపా ల్‌రెడ్డి, జి. అమృతారెడ్డి పాల్గొన్నారు.

- కాచిగూడ

## నిలోఫర్‌కు రెటినో స్కాన్ పరికరం

తెలుగు యూనివర్సిటీ, జూలై 30: నిలోఫర్ దవా ఖానలో చిన్న పిల్లల దృష్టిలోపాన్ని గుర్తించే అధునా తన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వెల్‌షాలిన్ రెటినో స్కాన్ పరికరాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రైడ్ సభ్యులు హామీద్ సుల్తానా, ఫాతిమా మంగళవారం దవాఖాన ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, కంటి వైద్య నిపు ణురాలు డాక్టర్ అర్చనకు అందజేశారు. ఈ సంద ర్భంగా డాక్టర్ అర్చన మాట్లాడుతూ, ఈ పరికరంతో నెలలు నిండకుండా తక్కువ బరువుతో పుట్టిన పిల్లల్లో కంటి సంబంధిత సమస్యలను కనుగొని సరైన సమ యంలో వైద్యం అందించేందుకు ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. ఇక నుంచి కంటి సమస్య లతో వచ్చే పిల్లలకు రెటినో స్కాన్ పరికరం సాయంతో సమస్యను గుర్తించి మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉందన్నారు. రోటరీ క్లబ్ సభ్యులకు ఆర్ ఎంఓ జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.

## నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలి

చిక్కడపల్లి, జూలై 30: పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే విడుదల చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెన్ష న్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్ల సమస్యల సాధన కోసం ధర్నాచౌక్‌లో పెన్షనర్లు మౌనదీక్ష నిర్వహించారు. వారికి హరగోపాల్ మద్దతు తెలిపారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తా నని చెప్పారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి , రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ టి.శుభాకర్ రావు, నాయకులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలువురు వక్తలకు పురస్కారాల ప్రదానం



ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, నాళేశ్వరం శంకరం, డా.ఎల్.వి. గంగాధరశాస్త్రికి పురస్కారాలను బహూకరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, జూలై 30 : తెలంగాణ ప్రభుత్వం, భాషాసాంస్కృతిక శాఖ, సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో సీల్‌వెల్ సుస్వరాలు – పలు వురి వక్తలకు సినారె ఆత్మీయ, దాశరథి, సినారె జీవిత సాఫల్య పురస్కారాల ప్రదానో త్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా సీల్‌వెల్ సీఎండీ బండారు సుబ్బా రావు, శృతిలయ చైర్మన్ భీంరెడ్డి విచ్చేసి ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డికి సినారె ఆత్మీయ పురస్కారం, డా.నాళేశ్వరం శంకరానికి దాశరథి పురస్కారం, గీతా గాన, ప్రవచన ప్రచారకర్త ఎల్.వి. గంగాధర శాస్త్రికి సినారె జీవిత సాఫల్యపురస్కారాలను బహూకరించారు. కార్యక్రమంలో కోలేటి దామోదర్‌గుప్త, కుసుమ భోగరాజు, ఆమని పాల్గొన్నారు.

## ముకుంద రామారావుకు కిన్నెర-సినారె సాహితీ పురస్కారం




తెలంగాణ ప్రభుత్వం, భాషాసాంస్కృ తిక శాఖ, కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్-నృత్యకి న్నెర ఆధ్వర్యంలో జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత పద్మభూషణ్ డా.సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకొని రచ యిత వై.ముకుంద రామారావుకు కిన్నెర – సినారె సాహితీ పురస్కార బహూకరణ కార్యక్రమం మంగళవారం రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, తెలంగాణ పూర్వ ప్రభుత్వ సలహాదారుడు కె.వి. రమణాచారి విచ్చేసి ముకుంద రామారావుకు పురస్కా రాన్ని బహూకరించారు. కార్యక్రమంలో ముద్దాళి రఘురామ్ పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

## రోడ్డు ప్రమాదాలు నివారించాలి



రోడ్డు ప్రమాదాలు నివారించడం డ్రైవర్ల తోనే సాధ్యమని, అప్రమత్తంగా ఉంటూ డ్రై వింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవ చ్చునని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్( ఖైరతాబాద్)సి.రమేశ్ అన్నారు. ప్రమాద రహిత వారోత్సవాలను కాచిగూడ డిపో మేనే జర్ టి.రఘు ఆధ్వర్యంలో మంగళవారం కాచిగూడ ఆర్టీసీ డిపోలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.రమేశ్ హాజరై ప్రమాద రహిత డ్రైవర్లను సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్ర మంలో డిప్యూటీ ఆర్ఎంలు(హయత్‌నగర్) సుచరిత, (చార్మినార్)బాబునాయక్, డిపో కార్మికులు పాల్గొన్నారు. - కాచిగూడ



మెహిదీపట్నం ఆర్టీసీ డిపోలో మంగళ వారం 35వ ప్రమాదరహిత వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన టోలిచౌకి ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రావు మాట్లా డుతూ.. ప్రమాదాలు జరుగకుండా వాహనా లను నడపడం కష్టమని, డ్రైవర్ల సేవలు విలు వైనవన్నారు. ప్రమాదాలు జరుగకుండా బస్సులను నడుపుతున్న ముగ్గురు డ్రైవర్లు, మెకానిక్‌లను డిపో మేనేజర్ బీవీకే మూర్తితో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అసి స్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ నమ్రత, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ రాజశేఖర్, సూపరిం టెండెంట్ కొండల్‌రావు పాల్గొన్నారు.

- మెహిదీపట్నం



ఆర్టీసీ డ్రైవర్లు మానసికంగా ధృడంగా ఉన్నప్పుడే ప్రమాదాలు జరుగవని సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ అన్నారు. గౌలిగూడలోని టీజీఎస్ఆర్టీసీ హైదరాబాద్ డిపో–1లో వారం రోజుల నుంచి కొనసాగు తున్న ప్రమాద రహిత వారోత్సవాలు మంగ ళవారంతో ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. డిపో–1 మేనేజర్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు సంకేతాలను పాటించినప్పుడే ప్రమాద రహిత డ్రైవింగ్ సాధ్యమన్నారు. సుధీర్ఘకాలంగా ప్రమాదాలు లేకుండా విధులను నిర్వర్తించిన డిపో డ్రైవ ర్లను సన్మానించారు. సీఐ స్వాతి, ఎంఎఫ్ ధనుంజయరావు, వెల్ఫేర్ బోర్డు సభ్యులు మేలోజు వెంకన్న, ఎన్ఏ రెడ్డి పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్



## ఉద్యోగ విరమణ

కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంగళవారం గ్రేడ్–1 ఫార్మాసిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, డాక్టర్లు గోపాల్, శ్రీనివాస్ రావు తదితరులు శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు.

- మెహిదీపట్నం

## సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జూలై 30 : ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. జవహర్ నగర్‌లోని శ్రీ వరాల పోచమ్మ ఆలయం వద్ద మంగళవాం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, ఆలయ కమిటీ అధ్య క్షుడు ఎ. కనకరాజుయాదవ్, చైర్మన్ సి.హెచ్. నిరంజన్, శ్రీరాములు పాల్గొన్నారు.

కాచిగూడ : బోనాలను పురస్కరించుకొని చెప్పల్‌బజార్ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరానగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతి థిగా కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

యంగ్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు లడ్డూయాదవ్ ఆధ్వర్యంలో చెప్పల్‌బజార్ నుంచి అమ్మవారిని కాచిగూడ వీధుల్లో కన్నుల పండువగా ఊరేగించారు. పోతురా జుల విన్యాసాలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 1600 మంది కళాకారుల ప్రదర్శనతో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, చి. ప్రవీణ్, సి. వినోద్‌యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

### ఫలహారం బండి ఊరేగింపు

నెహ్రూనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు దొర్నాల యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నల్లపోచమ్మ అమ్మవారిని దేవాలయం నుంచి నెహ్రూనగర్ వీధుల్లో పోతరాజుల విన్యాసాలతో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లపోచమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధులు భరత్‌రాజ్‌ముదిరాజ్,కాలేరు రామకృష్ణ పాల్గొన్నారు.

### మైసమ్మ బోనాలు

గోల్నాక : గోల్నాక డివిజన్ గోవింద్‌నగర్ శ్రీమైసమ్మ ఆలయం బోనాలు ఘనంగా నిర్వ హించారు. మంగళవారం నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానికులు పెద్ద ఎత్తున హాజరై అమ్మ వారికి బోనాలు సమర్పించారు. బీజేపీ నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, కాలేరు రాంచెందర్, కాలేరు శివ, పాల్గొ న్నారు.

మెహిదీపట్నం : ఆషాఢ మాసం బోనాలు నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలలో ఫలహా రబండ్ల ఊరేగింపుతో మంగళవారం తెల్లవా రుజామున ముగిశాయి. సోమవారం నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలలోని మెహిదీపట్నం, గుడిమల్కాపూర్, ఆసిఫ్‌నగర్, లంగర్‌హౌస్, సబ్జిమండి ప్రాంతాలలో ఫల హార బండ్ల ఊరేగింపులు కన్నుల పండువగా జరిగాయి. బోనాలను విజయవంతంగా ముగించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ధన్యవాదాలు తెలిపారు.



ఒరుగంటి మైసమ్మ ఆలయంలో బోనాల ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు



తమ సమస్యలు పరిష్కరించాలని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తున్న వీఆర్ఏలు


## కోఠి డీఎంహెచ్ఎస్ చౌరస్తాలో ఆశల ధర్నా

సుల్తాన్‌బజార్, జూలై 30 : సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే డిమాండ్‌తో సీఐ టీయూ అనుబంధ సంస్థ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలకు చెందిన వేలాది మంది ఆశా వర్కర్లతో మంగళవారం కోఠి డీఎంహెచ్ ఎస్ క్యాంపస్ ఆవరణలోని ఎన్‌హెచ్ఎం కా ర్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని చేప ట్టారు. కాగా ఆంధ్రాబ్యాంకు చౌరస్తా నుండి ర్యాలీగా బయలు దేరిన ఆశా వర్కర్లను పోలీ సులు ప్రధాన ద్వారం గేట్లు మూసి నిలిపివే యడంతో ఆశా వర్కర్లు డీఎంహెచ్ఎస్ చౌర స్తాలో తమ సమస్యలను పరిష్కరించాలని అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. కాగా కొంత మంది ఆశాలు గేట్లు దూకి కమిషనర్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ లేడని తెలపడంతో ఆశాలు పెద్దెతున్న నినాదాలు చేశారు. దీంతో పోలీసులు చేసేదిమి లేక కమి షనర్‌ను తక్షణమే పిలిపించారు. కార్యాలయా నికి వచ్చిన కమిషనర్‌తో చర్చలకు రమ్మని పోలీసులు ఆశా వర్కర్లను అడుగగా కమిషనర్ ధర్నా వద్దకే వచ్చి సమాధానం తెలపాలని పట్టుబట్టారు. దీంతో కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ధర్నా వద్దకు వచ్చి ఆశా వర్కర్లతో చర్చిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆశాల ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేల నిర్ణయం పైన ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని హామీనిచ్చిందని నేటికీ పరిష్కరించకపోవడంతో ధర్నా నిర్వ హించడం జరిగిందని అన్నారు. నెల రోజు లలో ఆశాల సమస్యల పరిష్కరిస్తానని తెలప డంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్ర మంలో ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నీలాదేవి, కోశాధికారి పి గంగమణి, ఆఫీస్ బేరర్‌లు ఎం శ్రీలత, ఎం. కొండాలక్ష్మి, పద్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ వేతనాన్ని అమలు చేయాలి

సుల్తాన్ బజార్, జూలై 30: నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు బేసిక్ వేతనాన్ని అమలు చేయాలని ఎన్‌హె చ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లా యీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోఠిలోని ఎన్‌హెచ్ఎం కమిషనర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. విధా నంలో 78 రకాల కేడర్‌లతో 17 వేల మంది ఉద్యోగులు విధులను నిర్వహిస్తున్నా రన్నారు. నిత్యం విధులను నిర్వహించడం ద్వారా కింది స్థాయి ప్రజానీకానికి వైద్య సేవలు అందుతున్నప్పటికీ కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడంతో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని విమర్శించారు. న్యాయమైన సమ స్యలను పరిష్కరించేంత వరకు పోరాటాలను నిర్వహిస్తూనే ఉంటామన్నారు. ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ రాజేశ్‌ఖన్నా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల సుబ్ర మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో బోనాలు



టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ తదితరులు

చిక్కడపల్లి, జూలై 30: బోనాలు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని గ్రంథాలయం పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నా రు. జిల్లా టీఎన్జీవోస్ యూనియన్, సిటీ గ్రంథాలయం సంస్థ ఆధ్వర్యంలో మం గళవారం నగర గ్రంథాలయ ప్రాంగణం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలుజరిగాయి. యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శాగంటి అయోధ్య, బొల్లం మహేందర్ ఆధ్వర్యంలో బోనాల వేడుకను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రియాజ్ హాజరయ్యారు. టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ, పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఏవీఎన్ రాజు, నగర కేంద్ర గ్రంథాలయం కార్యదర్శి పి.పద్మజ, స్థానికి కార్పొరేటర్ పావని, టీఎన్ జీవో యూనియన్ నగర కార్యదర్శి విక్రమ్ కుమార్, గ్రంథాలయ మాజీ చైర్మన్ ప్రసన్న రామ్మూర్తి, గ్రంథాలయ ఉద్యోగులు పెద్దసం ఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



సుల్తాన్ బజార్, జూలై 30 : ప్రయా ణికుల సౌక ర్యార్థం రంగా రెడ్డి రీజియన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నట్లు ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ ఎం. శ్రీలత అన్నారు. మంగ ళవారం ఎంజీబీఎస్‌లో తన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ.. మహాలక్ష్మి పథకం ద్వారా రంగారెడ్డి రీజియన్‌లో రెండు కోట్ల మంది, తెలంగాణ వ్యాప్తంగా 63 కోట్ల మంది మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారన్నారు. ఆర్టీసీలో విధులు నిర్వ హిస్తున్న ఉద్యోగుల సౌకర్యార్థం సీబీఎ స్‌లోని రెస్ట్ రూంలలో 34 ఏసీలు, జూబ్లీ బస్‌స్టేషన్‌లోని రెస్ట్ రూమ్‌లలో 16 ఏసీలను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. నూతన పడకలు కొనుగోలు చేయాలనే ప్రతిపాదనను హెడ్ ఆఫీసుకు పంపించామని అన్నారు. గత సంవత్స రంలో రంగారెడ్డి రీజియన్ పరిధిలో 280 నూతన బస్సులను ప్రవేశ పెట్టా మని, అందులో 38 ఏసీ (16 స్లీపర్, 22 హైబ్రిడ్), 29 నాన్ ఏసీ హైబ్రిడ్,10 రాజధాని ఏసీ ,131 సూపర్ లగ్జరీ,17 డీలక్స్ , 51 ఎక్స్‌ప్రెస్ , 5 పల్లె వెలుగు ఉన్నాయని ఆమె వివరించారు. మహాల క్ష్మిపథకానికి పెరిగిన డిమాండ్ మేరకు నూతనంగా 60 ఎక్స్‌ప్రెస్ బస్సులు, 40 పల్లె వెలుగు బస్సుల కొనుగోలు ప్రతిపా దనలు పరిశీలనలో ఉన్నాయని వెల్ల డించారు. పెరుగుతున్న ఎలక్ట్రిక్ బస్సుల దృష్ట్యా ఛార్జింగ్ స్టేషన్‌ల కోసం తొలి విడతగా హైదరాబాద్–2 డిపోలో 16 ఛార్జింగ్ స్టేషన్‌లు, మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌లో 10 ఛార్జింగ్ స్టేషన్‌లను మరో నాలుగు, ఐదు నెలల్లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను రూపొందించి నట్లు తెలిపారు.

## వాచ్‌మెన్‌పై ముగ్గురి దాడి

కాచిగూడ,జూలై 30: వాచ్‌మెన్‌పై ముగ్గురు వ్యక్తులు దాడి చేసిన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, అడ్మిన్ ఎస్సై సుభాష్ వివరాల ప్రకారం.. బర్క త్‌పురకు చెందిన ఆంజనేయులు లలిత అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్. మంగళ వారం తెల్లవారుజామున ఆంజనే యులు పాల కోసం బర్కత్‌పుర ఎస్‌బీఐ బ్యాంక్ సమీపానికి వెళ్తుండగా ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వాచ్‌మెన్‌పై దాడిచేసి పారిపోయారు. వాచ్‌మెన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు ద ర్యాప్తు చేస్తున్నారు.